# తెలంగాణ రాష్ట్ర సాధారణ జీవిత భీమా పథకం (TSGLI)



- కస్తూరి వెంకట్,
అసోసియేట్ అధ్యక్షులు,
టీఎన్జీవో కేంద్ర సంఘం, 9948041148

భీమా ఉంటే ధీమా అనే నానుడి 100కు 100 శాతం నిజమని సమాజంలో భాగమైన ఉద్యోగులుగా గుర్తిద్దాం. మనకు ఎల్.ఐ.సి., పి.ఎల్.ఐ. లాంటి భీమా పాలసీలతోపాటు యిటీవల కాలంలో అనేక ప్రైవేట్ భీమా కంపెనీలు జీవిత భీమాలు యిస్తున్నాయి. అయితే, పై వాటి అన్నింటి కంటే ఉద్యోగుల జీవిత భీమా (టిఎన్జిఎల్.ఐ.) అత్యుత్తమైనదని ప్రభుత్వోద్యోగులుగా మనం అందరం గుర్తించలేకపోతున్నాం. ఎందుకంటే ఎల్.ఐ.సి., పి.ఎల్.ఐ., ఎస్.బి.ఐ. లైఫ్, హెచ్.డి.ఎఫ్.సి. లైఫ్‌ల గురించి ఏజెంట్లు వ్యాపారరిత్యా వివరిస్తారు కానీ, టి.ఎస్.జి.ఎల్.ఐ. గురించి మనకు మనం అవగాహన కలిగించుకోవాల్సిందే. అసలే, కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం విషకోరలు చాస్తున్న సమయంలో ప్రభుత్వ భీమా పథకం మాత్రం గొప్పగా పనిచేస్తుంది. ఉద్యోగులు స్లాబు రేట్లపైన కాకుండా బేసిక్ పై 20% వరకు ప్రీమియం చెల్లించవచ్చు (జి.వో.ఎం.ఎస్. నం. 26, తేది. 22.02.1995). అనగా, 20,000/- వరకు టిఎస్‌జిఎల్ఐ ప్రీమియం చెల్లించవచ్చు.

ఉదా: 2010 లో భర్తీ అయినప్పుడు మన APGLI/ TSGLI చందా 350/- ఉండేది, దానికి అందరికీ 'A' బాండ్ వచ్చింది, 2015 PRC తో జీతం పెరగ్గానే ఇంకో 300/- పెరిగి చందా 650/- అయ్యింది. పెరిగిన 300/- ల కి 'B' బాండ్ వచ్చింది. కొందరికి ఇంకా రాలేదు. బాండు తీసుకోకపోతే జరిగే నష్టం గురించి చివరగా తెలుసుకుందాం.

ఇంకొందరు మన ఉద్యోగులు అయితే బాండ్ కోసం దరఖాస్తు కూడా పెట్టలేదు, దరఖాస్తు పెట్టాలనే విషయం కూడా కొందరికి తెలియదు. కొందరు APGLI/TSGLI గురించి అవగాహన ఉన్న వాళ్ళు వ్యక్తిగతంగా వాళ్ళ సామర్థ్యాన్ని బట్టి చందాను పెంచుకున్నారు. దానికి పెరిగిన మొత్తానికి మళ్ళీ బాండ్ లు వస్తాయి.

ఎప్పుడైతే మనం APGLI/TSGLI అమౌంట్ ని పెంచుకుంటామో... అది జీతంలో కట్ అయి పే స్లిప్ రాగానే వెంటనే ప్రపోసల్ ఫామ్ తీసుకుని దరఖాస్తు చేయాలి. అది ఎందుకో ఒక ఉదాహరణ చెప్తాను.

ఒకతను.. అందరూ APGLI/TSGLI మంచిది అని చెప్తే తన చందా 350/- కి 2650/- కలిపి 3000/- చేశాడు. కానీ బాండ్ కోసం దరఖాస్తు చేయలేదు. దరఖాస్తు చేయాలనే విషయం అతనికి తెలియదు, ఎవరూ చెప్పలేదు. అలా రెండున్నర సం"లు గడిచిపోయాయి, దురదృష్టం వల్ల అతను ప్రమాదంలో మరణించాడు. మరణానంతరం అతనికి రావాల్సిన అన్ని బెనిపిట్స్ తో పాటు APGLI/TSGLI బెనిపిట్స్ కూడా వచ్చాయి, కానీ 300 రూ"ల ఒక 'A' బాండ్ బెనిపిట్స్ మరియు మాత్రమే వచ్చాయి, 2650 రూ"ల బెనిపిట్స్ రాలేదు. ఎందుకంటే అతను 'B' బాండ్ కోసం దరఖాస్తు చేయలేదు కాబట్టి. నెల నెలా 2650రూ"లు అతని జీతం నుండి కట్ అయి అతని APGLI/TSGLI ఖాతాలో కలిసాయి. కానీ 'B' బాండ్ కోసం దరఖాస్తు చేయకపోవడం వల్ల 2650 రూ"ల 'B' బాండ్ బెనిపిట్స్ రాలేదు, నెల నెలా కట్ అయిన 2650 రూ"ల రెండున్నర సం"ల మొత్తాన్ని వాపసు చేశారు. అతను 'B' బాండ్ కి దరఖాస్తుకు చేయకపోవడం వల్ల అతని కుటుంబం ఎన్ని లక్షల డబ్బులను కోల్పోయిందో అర్థం చేసుకోవాలి. దీని గురించి తదుపరి విశ్లేషించుకుందాం.

APGLI/TSGLI పాలసీలో.... ఉద్యోగి యొక్క వయస్సుని బట్టి అతను కట్టే ప్రీమియంకు రేటు నిర్ణయిస్తుంది ప్రభుత్వం.

అంటే... గతంలో 21 సం॥ల వయస్సు నుండి 53 సం॥ల వయస్సు వరకు(53 సం॥ల వయస్సు తర్వాత APGLI/TSGLI చేయరాదు) **కానీ యిటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుండి 61 సంవత్సరాలకు పెంచింది కనుక** TSGLI **ని 19 సం॥లు పైన మరియు 56 సం॥ల వరకు తీసుకోవచ్చని** G.O.Ms.No. 92, Finance (Admn-

I) Dept, Dt. 16.08.2021 **ద్వారా తెలిపింది.** ఈ వయస్సుకు ఇన్ని రూ॥లు అని మనం కట్టే ప్రీమియం రూ॥లను బట్టి మనకు బాండ్ వాల్యూ నిర్ణయించబడుతుంది. కింద చెప్పేది జాగ్రత్తగా చదివి అర్థం చేస్కోండి. ఇప్పుడు నా వయస్సు 29 సం"లు. నేను 4000 రూ"ల ప్రీమియం కడితే నేను కట్టిన ఒక్కోరూపాయికి ప్రభుత్వం 329 రూపాయల 50 పైసలు ఇస్తుంది. అంటే 4000x329.50=13,18,000 రూ"లు. అక్షరాల 13 లక్షల 18 వేల రూ"లు నా బాండ్ వాల్యూ.

29 సం॥ల వయసున్న నాకు ఇంకా 29 సం॥ల సర్వీసు ఉంది, ఈ సర్వీసు కాలం 29 సం॥లకు నా బాండ్ వాల్యూ 1318000 రూ॥లకు సంవత్సరానికి 10% బోనస్ ఇస్తుంది. అంటే 1318000X290=3822200/- అక్షరాల 38 లక్షల 22 వేల 200 రూ॥లు నా పదవీ విరమణ సమయంలో బోనస్ గా వస్తుంది. మరియు బాండ్ వాల్యూబోనస్ కలిపి అంటే 1318000+3822200=5140200/- అక్షరాలా 51 లక్షల 40 వేల 200 రూ"ల వరకు(కొంచం అటూ ఇటూ గా) పదవీ విరమణ సమయంలో తీసుకుంటా.

ఇది మీరు నమ్మగలరా?

నెల నెలా 4000 లు 29 సం॥లకి 13,92,000 మాత్రమే... కానీ నేను నా 58 సం॥ల వయస్సలో (58 సంవత్సరాలకు రిటైర్‌మెంట్) అరకోటి పైగా తీసుకుంటాను. LIC కాదు, PLI కాదు ఏ భీమా కంపెనీ కూడా ఇంత పెద్ద మొత్తం ఇవ్వదు ఒక TSGLI మాత్రమే ఇస్తుందని ఘంటాపథంగా చెప్పగలను. ఇది నిజం, ఎందుకంటే... వేరే భీమా కంపెనీలు వాళ్ళ వేల మంది ఉద్యోగులకు జీతాలివ్వాలి, ఏజెంట్లకు కమీషన్ లు ఇవ్వాలి, అవన్నీ ఎక్కడి నుండి ఇస్తాయి మనం కట్టే డబ్బుల నుండే కదా.... మళ్ళీ లాభాలు రావాలి.

TSGLI ప్రభుత్వాదినిది, దీంట్లో వచ్చే లాబాలు ఎవరూ పంచుకోరు, ప్రభుత్వం దీని నుండి రాబడి ఆశించదు. అందువల్ల ఎక్కువ బెనిఫిట్స్ ఇస్తుంది.

మరణించిన ఉద్యోగి అతని 25 సం॥ల వయస్సులో 2650/- కి అతని చందా పెంచి, B బాండ్ కి దరఖాస్తు చేయక, 28 సం॥ల వయస్సులో అతను మరణించడం వల్ల అతని కుటుంబం కోల్పోయిన మొత్తం రెండున్నర సం"ల బోనస్ తో కలిపి ఎంతో తెలుసా....??

అక్షరాలా 12 లక్షల 38 వేల 610 రూ॥లు. ఇది ఎవరూ ఆర్చలేని, తీర్చలేని నష్టం.

అతను తెలియక చేసిన తప్పును మనం ఎవరమూ చేయకూడదు.

వయస్సుల వారిగా.... మనం కట్టే రూపాయికి ప్రభుత్వం ఇచ్చే వెలను కింద ఇస్తాను. మీరు బాగా అలోచించి TSGLI చందాను మీ సామర్థ్యాన్ని బట్టి ఎంత పెంచాలో నిర్ణయించుకుని ఆ విదంగా ముందుకు వెళ్ళండి. అలాగే సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను క్రమంగా చదవండి. తద్వారా ప్రభుత్వం యిచ్చే మొత్తం తెలుస్తుంది.

| Age | - | Rate |
|---|---|---|
| 25 | - | 389.50 |
| 26 | - | 374.10 |
| 27 | - | 359 |
| 28 | - | 344.10 |
| 29 | - | 329.50 |
| 30 | - | 315.10 |
| 31 | - | 301 |
| 32 | - | 287.20 |
| 33 | - | 273.60 |
| 34 | - | 260.30 |
| 35 | - | 247.30 |

వయస్సు పెరిగినా కొద్దీ.... ప్రభుత్వం ఇచ్చే వెల తగ్గుతూ వచ్చింది కదా... ఎందుకంటే వయస్సు పెరుగుతున్న కొద్దీ మనిషికి రిస్క్ పెరుగుతుంది. అందుకని ఏ జీవిత బీమా కంపెనీ అయినా వయస్సును బట్టి పాలసీని నిర్ణయిస్తాయి.

చిన్న వయస్సులోనే పాలసీ చేస్తే చాలా ఎక్కువ భీమా అమౌంట్ మనకు వస్తుంది. అందుకని ఆలస్యం చేయకండి.

మిత్రులారా.... పెంచని వాళ్ళు పెంచండి, పెంచిన వాళ్ళు బాండ్ లకి దరఖాస్తు చేయండి.

ఈ సమాచారం తెలియజేసి వాళ్ళతో TSGLI అమౌంట్ పెంచుకోమని చెప్పండి. అలాగే సీనియర్స్ కి కూడా తెలియజేయండి.

**TSGLI సమాచారం ముఖ్యమైన ఉత్తర్వులతో**

☞ 2015 రివైజ్డ్ స్కేల్స్ అనుసరించి TSGLI స్లాబు రెట్లు సవరించడం జరిగింది.

(G.O.Ms.No. 49 తేది:27-04-2015)

pay from Rs.13000 to Rs.26400-Rs.500

pay from Rs.16401 to Rs.21230-Rs.650

pay from Rs.21231 to Rs.28940-Rs.850

pay from Rs.28941 to Rs.35120-Rs.1150

pay from Rs.35121 to Rs.48600-Rs.1400

pay from Rs.48601 & above -Rs.2000

☞ స్లాబురేట్ల పైన కాకుండా బేసిక్ పే పై 20% వరకు ప్రీమియం చెల్లించవచ్చు.

(G.O.Ms.No.26 తేది:22-02-1995)

☞ సరళీకరరించిన ప్రతిపాదన దరఖాస్తును ప్రవేశపెట్టడం జరిగింది.

(G.O.Ms.No.189 తేది:10-07-2013)

☞ మున్సిపల్ ఉద్యోగ,టీచర్లకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.ఎయిడెడ్ టీచర్లకు వర్తించదు.

(G.O.Ms.No. 25 తేది:03-03-2011)

☞ గతంలో 21 సం॥ పైన 53 సం॥ లోపు (యిప్పుడు 19 సంవత్సరాల పైన 56 సంవత్సరముల లోపు) వయస్సు గల రాష్ట్ర ప్రభుత్వ మరియు పంచాయతీరాజ్ ఉద్యోగులు,10 సం॥ సర్వీసు పూర్తిచేసిన వర్క్ చార్టెడ్ ఉద్యోగులు తప్పనిసరిగా తమజీతాల నుంచి రికవరీ చేసి పాలసీబాండ్ పొందాలి.

☞ గర్భిణీలు ప్రసవించిన 6 నెలల తరువాతే భీమాకు అర్హులు.

☞ ప్రస్తుతం పాలసీ చెల్లిస్తున్నవారు 48 సం॥ దాటినవారు మరోపాలసీ 53 సం॥ల వయస్సు వరకు మాత్రమే తీసుకోవచ్చును.

(Memo.No.29335/342/A2 తేది:05-03-2010 & G.O.MsNo.16 తేది:17-02-2011)

కానీ G.O.Ms.No. 92, Finance (Admn-I) Dept. Date : 16.08.2021 ద్వారా ఉద్యోగులు 19 సంవత్సరముల పైన మరియు 56 సంవత్సరముల లోపు గలవారు టి.ఎన్.జి.ఎల్.ఐ. పాలసీలు తీసుకోవడానికి అర్హులు.

☞ అప్రెంటీస్ వ్యవస్థ రద్దుకావడం వల్ల 1సం॥ వరకు వేచి వుండకుండా మొదటి నెల జీతంతో మినహాయించవచ్చు.

(G.O.Ms.No. 199 తేది:30-07-2013

☞ ఉద్యోగుల జీతాల నుంచి ప్రీమియం మినహాయించి, ప్రతిపాదనలు స్వీకరించి, వాటిని జిల్లా కార్యాలమునకు పంపవలసిన బాధ్యత DDO లకు ఉంది.

(G.O.Ms.No.43 తేది:21-01-1989)

(G.O.Ms.No. 368 తేది:15-11-1994)

☞ పాలసీ నెంబర్ మరియు నామిని వివరాలు విధిగా సర్వీసు రిజిస్టరులో నమోదు చేయించాలి.

TSGLI ప్రీమియంకు సెక్షన్-80సి ప్రకారం ఆదాయపు పన్ను నుండి మినహాయింపు కలదు.

☞ సం॥కి 9% వడ్డీతో 90% వరకు లోన్ సౌకర్యం కల్పిస్తారు.

☞ Sum Assured 10 లక్షలు దాటిన సందర్భంలో గుడ్ హెల్త్ సర్టిఫికెట్ మరియు Non Availment on leave on medical ground certificate సమర్పించాలి.

☞ బాండ్ పై లాస్ట్ ప్రీమియం డేట్ స్పష్టంగా వ్రాయబడి ఉంటుంది.ఆ ప్రకారం డిడక్షన్స్ ఆపివేయాలి. ఇన్సూరెన్స్ మాత్రం రిటైర్మెంట్ వరకు కొనసాగుతుంది.

**మిత్రులకు గమనిక**

TSGLI పెంపునకు సంబంధించి Enhancement చేసుకునేవారు తమ యొక్కబాండ్ విలువ పది లక్షలు దాటినట్లు అయితే గుడ్ హెల్త్ సర్టిఫికెట్ తో(అసిస్టెంట్ సివిల్ సర్జన్ లేదా సివిల్ సర్జన్ గారిచేత) పాటుగా లాస్ట్ 3years నుండి ఎటువంటి మెడికల్ తీసుకోలేదని DDO గారిచేత Attestations చేసుకోవాలి.... అదేవిధంగా సర్వీస్ బుక్ లోని మొదటి మూడు పేజీల తో పాటు మెడిక లీవ్ కి సంబంధించిన పేజీ నకు కూడా డి డి ఓ గారి చేత Attestations చేయించవలెను....

1) Enhancement ప్రపోజల్ ఫామ్ 2 సెట్లు....

2) డి డి ఓ గారి కవరింగ్ లెటర్ 2....(ఒకటి ఒరిజినల్ రెండోది జిరాక్స్ కాపీ రిసీవ్డ్ కాపీ కొరకు) అదేవిధంగా

3)డి డి ఓ గారికి ఒక వినతిపత్రం..... 10 లక్షల లోపు వారికి ఒక Enhancement ప్రపోజల్ ఫామ్ పంపితే సరిపోతుంది....

**Enclosures:**

1. Covering letter
2. TSGLI form
3. Salary slip/ TSGLI Deduction SCHEDULE
4. NON Availment medical certificate from DDO
5. GOOD HEALTH CERTIFICATE
6. TSGLI BOND XEROX